జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
సోమవారం | 27 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 6

## ఘనంగా వాసవిమాత జయంతి ఉత్సవాలు



6 లో

# సంజీవని శక్తి

- మగువలకు అండగా కత్తి కార్తీక
- టీమ్ కత్తి కార్తీక ఫౌండేషన్ అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు
- మా ఇంటి లక్ష్మీతో మహిళలకు భరోసా

**దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** మహిళలకు అండగా నిలిచేందుకు, మహిళా సాధికారత కోసం మహిళలకు చేదోడు వాదోడుగా నిలిచేందుకు కత్తి కార్తీక కంకణం కట్టుకుంది. అందుకు బాసటగా తను గతంలో బి.ఎస్.పి. పార్టీలో ఉన్నా, కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే చివరికి బి.ఆర్.ఎస్. పార్టీలో నాటి సీ.ఎం. కేసీఆర్ హయంలో దుబ్బాక నియోజకవర్గ ప్రజల తరుపున మహిళలకు అండగా నిలిచేందుకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో ప్రతి సోదరి కష్టాలను తొలగించేలా టీమ్ కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించి దుబ్బాక మండలం శిలాజి నగర్ తాండా, మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ,5 వ వార్డు లోని 400 మంది బీడీ కార్మికులకు టీమ్ కార్తీక ఫౌండేషన్ అధ్వర్యంలో కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మిగతా 2లో..





## స్వీయ గణనకు మే 10 వరకు అవకాశం

### జిల్లా కలెక్టర్ కే హైమావతి



2 లో

## నేటి ఫ్యాషన్ ట్రెండ్‌కు సివికె బ్రాండ్



### లక్కీ డ్రా విజేతకు హరీష్ రావు ఫోన్
### అట్టహాసంగా జరిగిన లక్కీ డ్రా బహుమతుల కార్యక్రమం

**సిద్దిపేట, ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి):** పట్టణంలో 50 ఏళ్ల చరిత్ర కలిగిన సి వి కె టైలర్స్ నిర్వహించిన లక్కీ డ్రా బహుమతుల కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని విజేతలను అభినందించారు.లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన వైష్ణవి స్కూటీ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు స్వయంగా ఫోన్ చేసి హలో వైష్ణవి నేను మిగతా 2లో..

# సంజీవని శక్తి

**మగువలకు అండగా కత్తి కార్తీక**

**టీమ్ కత్తి కార్తీక ఫౌండేషన్ అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**మా ఇంటి మహా లక్ష్మీతో మహిళలకు భరోసా**





మొదటి పేజీ తరువాయి..

బీడీ కార్మికులతో కలిసి మాట్లాడుతూ... వారి సమస్యలు తెలుసుకొని మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు.

### - మహిళల ఆరోగ్యం

మహిళలు ఈ కిట్ వినియోగించడం ద్వారా తను పరోక్షంగా మహిళామణులకు దూరంగా ఉన్నప్పటికీ మహిళా లోకానికి చేయుతగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా మహిళా కిట్ల ద్వారా మహిళల ఆరోగ్యం దృష్ట్యా వారి ఎముకలు బలంగా నిలిచేందుకు కాల్షియం టాబ్లెట్లు, శరీరానికి అవసరమైన ఆరోగ్య సంరక్షణకు అవసరమయ్యే మల్టీ విటమిన్లు, శరీరంలో నీటి లభ్యతను పెంచేందుకు అవసరమయ్యే ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, నొప్పుల నివారణ మాత్రలు, జుట్టు బలంగా నిలిచేందుకు అవసరమయ్యే కేశ తైలం, కంటి అందాన్ని పెంచే కాజల్, కుంకుమ, పసుపు, క్రిములను, చేతి, కాళ్ళ గోర్లను తొలగించే వస్తువులు, అలంకరణ వస్తువులు, పర్యావరణానికి అందరికీ అండగా నిలిచే కాటన్ బ్యాగులు ఈ కిట్లలో మహిళలకు అందనున్నట్లు తెలిపారు.



### -మా ఇంటి మహా లక్ష్మి

మహిళలను మహారాణులుగా తయారు చేసే ప్రక్రియలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలోని 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలకు టీమ్ కార్తీక ఫౌండేషన్ అధ్వర్యంలో చీర, సారలతో ప్రతి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. మహిళలు మహారాణులు అంటూ మహిళలకు ఉత్తమ స్థానం అందిస్తున్న టీమ్ కార్తీక ఫౌండేషన్ అధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ధర్మాజీపేటకు చెందిన దివిటీ కవిత, గడుగు కల్పన, చామంతి, వెలది శిరీష, గడుగు స్వర్ణలతలు గర్భిణీ మహిళలను గౌరవంగా సన్మానించారు.

### - బలంగా ఉండాలి

మహిళలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రసవం సమయంలో ఆరోగ్యంగా ఉండాలని, బిడ్డను కనేందుకు తల్లి మరింత బలంగా ఉండడంతో పాటు, తల్లి, బిడ్డ క్షేమంగా ఉండేలా చూడాలని కత్తి కార్తీక వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు.



### - ఆడపిల్లా బరువు కాదు - బహుమానం

ఆడపిల్ల పుట్టడం నేటి కాలంలో బరువుగా కాకుండా బహుమానంగా భావించాలని కత్తి కార్తీక సూచించారు. రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన కాశమైన లక్ష్మీ జనార్దన్ దంపతులకు ఆడబిడ్డ జన్మించడం పట్ల విషయం తెలుసుకున్న కత్తి కార్తీక వారి కుటుంబాన్ని కలిసి చంటి పాప ఆరోగ్యం, తల్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని టీమ్ కత్తి కార్తీక ఫౌండేషన్ అధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక ఫిక్స్డ్ డిపాసిట్ తో పాటు, బేబి కిట్, డ్రెస్ అందించారు.

### - మరిన్ని సేవలు

దుబ్బాక నియోజకవర్గ మహిళా మణుల కోసం తను రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కత్తి కార్తీక ఒక ప్రకటనలో తెలిపారు. మహిళామణులకు ఆర్థిక భరోసా అందించడంతో పాటు, వారి ఆర్థిక స్వావలంబనకు తాను తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు.









## నేటి ఫ్యాషన్ ట్రెండ్‌కు సివికె బ్రాండ్

మొదటి పేజీ తరువాయి..

హరీష్ రావు మాట్లాడుతున్న మీరు సి వి కె లక్కీ డ్రాలో ఫస్ట్ ప్రైజ్గా స్కూటీ గెలుచుకున్నారు అని చెప్పడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.వైష్ణవి కుటుంబ సభ్యులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ, బహుమతి గెలవకపోయినా హరీష్ రావు మాట్లాడినదే పెద్ద సంతోషమని తెలిపారు. కరీంనగర్కు చెందిన సందీప్, చిన్నకొడూరుకు చెందిన మాడూరి సురేష్ వరుసగా రెండో, మూడో బహుమతులు గెలుచుకున్నారు. వారికి హరీష్ రావు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, 50 ఏళ్ల చరిత్ర కలిగిన సి వి కె టైలర్స్ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సి వి కె బ్రాండ్ నిత్యం నూతనంగా వెలుగొందుతూ, నేటి ఫ్యాషన్ ట్రెండ్కు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త కార్యక్రమాలతో ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

## స్వీయ గణనకు మే 10 వరకు అవకాశం

### జిల్లా కలెక్టర్ కే హైమావతి

సిద్దిపేట , ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి): 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన చేసుకునే అవకాశం కల్పించామని జిల్లా కలెక్టర్ కే హైమావతి తెలిపారు. ఈ ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్వేర్ను రూపొందించిందని, దీని ద్వారా ప్రతి ఒక్కరూ స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు .స్వీయ గణన కోసం మొత్తం 9 దశలు ఉండగా, పోర్టల్లో లాగిన్ అయి కుటుంబ వివరాలతో పాటు సాఫ్ట్వేర్ అడిగే 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాలని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత సిస్టమ్ ఇచ్చే ఐ డి ను స్క్రీన్షాట్గా సేవ్ చేసుకోవాలని తెలిపారు.తరువాత జనాభా లెక్కల సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐ డి చూపిస్తే, వారు వివరాలను ధృవీకరించి నమోదు ప్రక్రియను పూర్తి చేస్తారని వివరించారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, మొబైల్ ఫోన్, కంప్యూటర్ , ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఏ పరికరం ద్వారానైనా మే 10లోపు ఆన్లైన్లో స్వీయ గణన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## రైతులు దళారులను ఆశ్రయించవద్దు

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి, ఏప్రిల్ 26, ( ప్రజా జ్యోతి) : మిరుదొడ్డి, అక్బర్పేట భూంపల్లి మండలాల పరిధిలో పోతారెడ్డిపేట, చెప్యాల, మల్లుపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ధాన్యంలో తేమ శాతం నియంత్రణలో ఉండేలా బాగా ఎండబెట్టి, మట్టి లేకుండా శుభ్రంగా తీసుకురావాలని రైతులకు సూచించారు. ధాన్యం





కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్యను శాలువాతో సన్మానించి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, బొమ్మరి సంయుక్త-శ్రీధర్, డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీడిపల్లి రవి, పోలీస్ రాజులు, తోట కమలాకర్ రెడ్డి, బాలరాజు, మాజీ జడ్పీటీసీ సుకూరి లింగం, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుల ఉత్సవ సభను ఘనంగా నిర్వహించాలి

### కర పత్రాన్ని విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



అక్బరుపేట్/ భూంపల్లి, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి): ఈ నెల 30న దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో నిర్వహించనున్న మహనీయుల ఉత్సవ సభ కర పత్రాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భూంపల్లి, అక్బర్ పేట మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మహనీయులను గుర్తు చేసుకోవడం మంచి పరిణామామన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక విప్లవానికి నాంది పలికారని, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసి పేదలకు హక్కులను కల్పించి సామాజిక హోదాను కల్పించారని, బాబు జగ్జీవన్ రామ్ దేశంలోనే మొట్టమొదటి దళిత ఉప ప్రధానిగా ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. సమాజంలో అంతరాలు ఉండొద్దని మహనీయులు కలలు కన్నారని వారి కళలు సాకారం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవడానికి చీకోడ్ లో చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అస యాదగిరి, మాజీ సర్పంచ్ లు తౌడ శ్రీనివాస్, బండమీద మల్లన్న, ప్రముఖ కవి, గాయకుడు నర్సింలు, ఇనుప సురేష్ , కన్జుమర్ ఫోరం అధ్యక్షుడు కుంబాల రవి, టెలికం బోర్డు సభ్యులు వనం కనకయ్య, నాయకులు కమ్మరి శ్రీనివాస్, ఇనుప శ్రీకాంత్, రమేష్, బండ రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### బిఆర్ఎస్ పార్టీ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని తొగుట మండల బిఆర్ ఏఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటలకు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు వచ్చి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఘనంగా ఎగురవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని సూచించారు. కెసిఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం పోరాటం చేసి తెలంగాణ ను సాధించుకోవడం తో పాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ను దేశం లోనే ముందు వరుసలో నిలిపడం జరిగిందన్నారు. ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం ప్రజలే భవిష్యత్తు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని జీడిపల్లి రాంరెడ్డి ఆకాంక్షించారు.

# దళారుల నమ్మిన మోసపోవద్దు



### మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి): రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరలు పొందాలని ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు ఆదివారం నాడు మండల పరిధిలోని బద్దిపడగా గ్రామం లో పాలమకుల పిఏసిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలను పొందాలన్నారు రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలన్నరు.

సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ అన్నారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పేట శంకర్, గ్రామ సర్పంచ్ మంద లక్ష్మి రాజు, ఇచ్ఛిట కార్యదర్శి రాజేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్.ఉపసర్పంచ్ రేపాక రాజేందర్,పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పవన్,మరియు డైరెక్టర్లు ,తిపని రాజేశ్వర్,గాండ్ల రమేష్, ఐలయ్య, రంగు రజిత అశోక్ గౌడ్, రంగారెడ్డి, జీవన్ నాయక్,ఆవుల నాగరాజు, కైతి రమేష్, సమ్మి బాబు, తిరుపతి, రాజశేఖర్ రెడ్డి,లాలు నాయక్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో జన గణనకు సంబంధించిన స్వీయ గణన ప్రారంభం

### స్వీయ గణనలో వివరాలు తెలియజేసి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరాం సంగీత

### ప్రతి ఒక్కరూ సహకరించాలి మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్



దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి): జన గణన–2027కు సంబంధించి తొలి దశలో నేటి నుంచి మే 10 వరకు ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేలా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియను ఆదివారం దుబ్బాక పట్టణంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరాం సంగీత, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత నివాసంలో స్వీయ గణనలో భాగంగా వారి కుటుంబ సభ్యుల వివరాలను, ఇతర అంశాలను అడిగి, ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ... జనాభా లెక్కల్లో భాగంగా నేడు ప్రారంభించిన స్వీయ గణనలో తొలి రోజు మున్సిపల్ లోని పాలకవర్గం సభ్యులందరూ తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని తెలిపారు. స్వీయ గణనలో మున్సిపల్ ప్రజలందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. దేశంలో తొలిసారిగా కాగిత రహితంగా డిజిటల్ విధానంలో జరుగుతున్న జనగణ కార్యక్రమంలో తొలి దశల్లో ఇండ్ల జాబితా గణన, గృహాల స్థితి, ఇతర వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఖ్చి.ఛ్చిటఋజౌరి.జీ పోర్టల్ లింక్ ఓపెన్ చేసి, సెల్ ఫోన్ నెంబర్ ద్వారా ఓటిపి సహాయంతో లాగిన్ కావాలన్నారు. అందులో ఇచ్చిన 34 అంశాలకు అనుగుణంగా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్వీయ గణన ఐడి(ఎస్ఈ–ఐడి) ఎస్ఎంఎస్ రూపంలో వస్తుందని తెలిపారు. గణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఈ ఎస్ఈ– ఐడి చూపించి వివరాలు ధ్రువీకరించుకోవచ్చన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన సమాచారం గోప్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సంధ్య, ఎన్యుమరేటర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాదవశాత్తు స్ప్రింక్లర్లు దగ్ధం

### ఆదుకోవాలని రైతన్న వేడుకోలు

చిన్నకోడూరు, ఎప్రిల్26, (ప్రజాజ్యోతి): ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకొని స్ప్రింక్లర్ పైపులు దగ్ధమైన ఘటన మండల పరిధి చంద్లాపూర్ లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిగురు యాదగిరికి వ్యవసాయ పొలంలోని ట్రాన్స్ఫార్మర్ సమీపంలో స్ప్రింక్లర్ పైపులను ఉంచాడు. ఆదివారం నాడు ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు ఎగిసిపడి పైపులపై పడటంతో 80 పైగా పైపులు 20 స్ప్రింక్లర్లు కాలి బూడిద అయ్యాయి. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న తమకు ఎంతో నష్టం ఏర్పడిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తమ గోడును అర్థం చేసుకొని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు చిగురు యాదగిరి కోరాడు.


## మిట్ట మధ్యాహ్నం కాసులాబాద్లో చోరీ

### ఇంటికి తాళం వేసి పెళ్లికి వెళ్లిన కుటుంబం

### బంగారు నగలు అపహరణ



మిరుదొడ్డి, ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి) : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామంలో పట్టపగలే జరిగిన చోరీ ఘటన స్థానికులను భయాందోళనకు గురి చేసింది. గ్రామానికి చెందిన పురం శంకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్లో జరుగుతున్న ఓ వివాహానికి హాజరయ్యేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లగా, ఇదే అవకాశంగా భావించిన దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లోని బీరువాను తెరిచి అందులో ఉన్న బంగారు నగలను దోచుకెళ్లినట్లు సమాచారం. ఇంటి తాళం పగలగొట్టబడినట్లు గమనించిన స్థానికులు వెంటనే శంకర్కు సమాచారం అందించగా, ఆయన హుటాహుటిన ఇంటికి చేరుకుని చోరీ జరిగిన విషయం గుర్తించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న మిరుదొడ్డి ఎస్ఐ సమత కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి గురైన బంగారం, నగదు విలువపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని తెలిపారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. పట్టపగలే ఇళ్లకు తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పోలీసులు గస్తీ పెంచి, నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



చేర్యాల ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):చేర్యాల మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైశ్యభవనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం, అమ్మవారి పల్లకి సేవను పట్టణ పురవీధుల గుండా ఆర్యవైశ్య భవనం వరకు శోభాయాత్రగా నిర్వహించారు. ఆర్యవైశ్య భవనంలో పురోహితులు గణేశ పూజ, వాసవి అభిషేకం, అష్టోత్తర శతనామావళి మరియు కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వాసవి పారాయణం, చాలీసా పఠనం చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, తడక లింగం, శేరి బాల నారాయణ, ఉప్పల నాగరాజు, మంచాల కొండయ్య,తేరాల శ్రీనివాస్, దిడిగం నర్సింహులు, తాళ్లపల్లి శ్రీనివాస్,



ఓరుగంటి శ్రీకాంత్, పెద్ది రమేష్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి



కొండపాక ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి):- సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఘనంగా నిర్వహించారు. ఉమామహేశ్వర స్వామికి, వాసవి అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు చేసి మహిళలు సామూహిక పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళా విభాగం సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రారంభించిన తహసిల్దార్



చిన్నకోడూరు, ఎప్రిల్26, (ప్రజాజ్యోతి):తెలంగాణ జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) కార్యక్రమాన్ని మండల కేంద్రంలో తహసీల్దార్ సలీం మియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో ప్రజలు వారి కుటుంబ వివరాలను సొంతంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవవచ్చన్నారు.అధికారిక వెబ్సైట్లోకి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, వృత్తి, నివాస సమాచారం వంటి అంశాలను నమోదు చేయవచ్చని అదేవిధంగా వివరాలను తెలిపిన తర్వాత ప్రత్యేక హౌస్ లిస్ట్ నంబర్ వస్తుందన్నారు. అనంతరం ఇంటికి వచ్చే గణకులకు ఈ నంబర్ చూపడం ద్వారా ప్రక్రియను సులభతరం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మల్లారెడ్డి, కనకరాజు, రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావంతోనే తెలంగాణ సాకారం

## కెసిఆర్ కృషి ఫలితం రాష్ట్రం ఏర్పాటు

## దుద్దెడ చౌడాలమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు



కొండపాక ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ లేదు.. బీఆర్ఎస్ పార్టీ లేకపోతే ఇవాళ తెలంగాణ రాష్ట్రమే లేదు.తెలంగాణ సాధన కోసం నాలుగు కోట్ల ప్రజలను ఒక్క తాటి మీదకు తెచ్చిన మహానాయకుడు కేసీఆర్ అనిమాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పేర్కొన్నాడు. ఆదివారం కొండపాక మండలం దుద్దెడ చౌడాలమ్మ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. గుడి కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సిల్వర్ జూబ్లీ జరుపుకోనున్న వేళ రాష్ట్ర ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఇక్కడి ప్రజల అవసరాల కోసం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిమిత్తం కేసీఆర్ రూ. 30 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపాడు.బీఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే ఇవాళ దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని, తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో, స్వయంపాలనలో ఎంతో సంతోషంగా ముందుకు సాగుతున్నారన్నారుకేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ పార్టీ లేదని, అసలు బీఆర్ఎస్ పార్టీ అనేది లేకపోతే ఇవాళ ఈ తెలంగాణ రాష్ట్రమే లేదని పేర్కొన్నాడు. రాష్ట్రం ఏర్పాటుతోపాటు 33 జిల్లాలు పరిపాలన సాగడం అందులో సిద్దిపేట జిల్లా ఏర్పడడం అదంతా కేసీఆర్ కృషి అని అన్నారు.రాష్ట్రం ఏర్పాటుతోనే బీడువారిన ఈ నేలను ఇవాళ కాళేశ్వరం జలాలు ముద్దాడుతున్నాయని అంటే దానికి కారణం తెలంగాణ రావడం, బీఆర్ఎస్ పార్టీని స్థాపించడమే కదానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇవాళ తెలంగాణ ప్రజల్లో ఒక గొప్ప ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి నాటి ఉద్యమ చైతన్యాన్ని రగిల్చిందన్నారు.తెలంగాణ సాధన కోసం నాలుగు కోట్ల ప్రజలను ఒక్క తాటి మీదకు తెచ్చి, ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోయిన మహానాయకుడు కేసీఆర్ అని తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఈ శుభ సందర్భంగా ఉద్యమకారులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు హరీష్ రావును ఘనంగా సత్కరించారు.

## వివాహ వేడుకల్లో హరీష్ రావు



సిద్దిపేట, ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి): నియోజకవర్గంలోని పలు వివాహాది శుభకార్యాలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను కలుసుకుని, ఆనందాన్ని పంచుకున్నారు. కొత్త జీవితం ప్రారంభిస్తున్న జంటలకు ఆశీర్వాదాలు అందిస్తూ, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు అల్లం ఎల్లం గృహప్రవేశానికి, చల్ల శ్రీనివాస్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బీ ఆర్ ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, డా. రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కొండం సంపత్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పలువురు కుటుంబాలను పరామర్శించిన హరీష్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి): పట్టణంలోని పలువురు కుటుంబాలను పరామర్శించి వారికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.శివాజి నగర్కు చెందిన రిటైర్డ్ ఏసిటిఓ లక్ష్మిరాజం భార్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కలుసుకుని హరీష్ రావు సంతాపం వ్యక్తం చేశారు. గౌడ సంఘం నాయకుడు చిట్టి శంకర్ గౌడ్ ప్రమాదంలో కాలు గాయపడటంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భారత్ నగర్కు చెందిన సత్యనారాయణ ముదిరాజ్ గాయపడటంతో ఆయనను కూడా కలుసుకుని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌదీ అరేబియాలో 23 సంవత్సరాలుగా ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ హార్ట్ స్ట్రోక్తో మృతి చెందిన పొన్నం దశరథం గౌడ్ కుటుంబాన్ని హరీష్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, అధైర్య పడొద్దు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టు కరుణా కర్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలపారు.ఈ కార్యక్రమములో బీ ఆర్ ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి , రాజనర్సు, కొండం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతమడక ఫీల్ అసిస్టెంట్‌కు ఉత్తమ సేవల అవార్డు

సిద్దిపేట రూరల్ , ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి):సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామ పంచాయతీకి చెందిన ఫీల్ అసిస్టెంట్ కాసిరెడ్డి అమరేందర్ రెడ్డి ఉత్తమ సేవలకు గాను అవార్డు అందుకున్నారు. కూలీల హాజరు నమోదులో 200 మందికి పైగా ఎన్ఎంఎంఎస్ ద్వారా నమోదు చేసి విశేష ప్రతిభ కనబరిచినందుకు ఈ గుర్తింపు లభించింది .గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ కే. హైమవతి సమక్షంలో అమరేందర్ రెడ్డిని ఉత్తమ ఫీల్ అసిస్టెంట్ గా సన్మానిస్తూ వేయి రూపాయల నగదు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్, జెడ్పీ సీఈవో రమేష్, డీపీఓ రవీందర్ పాల్గొన్నారు.







## టిజిజిడిఏ ఎన్నికలు ఏకగ్రీవం



సిద్దిపేట రూరల్ , ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి):తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా యూనిట్ 2026- 2028 కాలా నికి నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఎన్నికల నియమావళి ప్రకారం చెల్లుబాటు అయిన నామినే షన్లు పదవుల సంఖ్యకు సమానంగా ఉండటంతో అన్ని పదవులకు అభ్యర్థులు పోటీ లేకుండా ఎంపికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు .అధ్యక్షుడిగా డా. బి. చందర్ (మెడికల్ కాలేజ్), ప్రధాన కార్యదర్శిగా డా. హేమరాజ్ సింగ్ (ఏరియా హాస్పిటల్, దుబ్బాక), ట్రెజరర్ గా డా. రాము కొతపల్లి (జిల్లా ఆసుపత్రి, గజ్వేల్) లు ఎన్నికయ్యారు.జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డా. ఏ.వి. శ్రీనివాస్ (ఏరియా ఆసుపత్రి, దుబ్బాక), డా. పి.ఎస్. వినోద్ బాబ్జీ, డా. శృతి బండి లు ఎంపికయ్యారు,ఉపాధ్యక్షుడిగా డా. ఏ. సాయి కిరణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు వైద్యుల సమస్యల పరిష్కారం, సేవల మెరుగుదలకు కృషి చేస్తామని తెలిపారు.

## దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనంగా



దౌల్తాబాద్ , ఎప్రిల్ 26: ( ప్రజా జ్యోతి ) దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగాల రాజిరెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై యువ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్, సీనియర్ జర్నలిస్ట్ బ్యాగరి శంభులింగం, దుర్గా రెడ్డి,ముద్రకోళ్ల యాదగిరి, గణేష్ పంచమి తదితరులు పాల్గొన్నారు. వారు రాజిరెడ్డి కుటుంబాన్ని అభినందిస్తూ, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో నిశ్చితార్థ కార్యక్రమం నిర్వహించగా, ఆహ్వానితులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులకు భోజన విందు ఏర్పాటు చేశారు.

## జానో జాగోతో గడపగడపకు చైతన్యం

సిద్దిపేట, ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి): ముస్లింల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా జానో జాగో సంఘాన్ని ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని సంఘం అధినాయకత్వం పిలుపునిచ్చింది. సిద్దిపేటలో జరిగిన ముఖ్య నేతల సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సయ్యద్ నిసార్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా తన్జిలుర్ రహ్మాన్ నోమాని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజంలో రాజకీయ చైతన్యం పెంపొందించడం, ఆర్థికంగా బలోపేతం చేయడం, సామాజిక అభివృద్ధి సాధించడమే జానో జాగో లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబంతో నేరుగా అనుసంధానం పెంచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో మహమ్మద్ గౌస్ పాషాను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ రహీం, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్, కేంద్ర కమిటీ సభ్యుడు మెహరాజ్, గ్యాదరింగ్ కమిటీ కో-కన్వీనర్ సుభాన్ అలీ, రాష్ట్ర కమిటీ సభ్యుడు సయ్యద్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటస్థలం తోనే పూర్తి విద్య

### ఘనంగా జిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి):విద్యాసంస్థలు కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, సమగ్ర అభివృద్ధికి వేదిక కావాలని, అందుకు తగిన సదుపాయాలు కల్పించాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు నిచ్చారు. సిద్దిపేటలో బూరుగుపల్లి చౌరస్తా వద్ద జి ఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మాత్రమే కాదు, పిల్లల్లో నైపుణ్యతను పెంచే స్కిల్ డెవలప్మెంట్ కూడా అంతే కీలకమని, భవిష్యత్తు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఇవి తప్పనిసరి అని తెలిపారు. ఇప్పటికే చిన్న వయసులోనే పిల్లలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతకంటే ముఖ్యమైందని హరీష్ రావు అన్నారు. క్రీడలు పిల్లలకు శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయని, జీవితాన్ని సమతుల్యం చేస్తాయని తెలిపారు.జి ఎం ఆర్ పాఠశాల ఆట స్థలం తోనే పాఠశాల ప్రారంభం కావడం నిజంగా అభినందనీయం అని పేర్కొంటూ, ఇది సరైన దిశలో అడుగు అని కొనియాడారు.పాఠశాల అంటే కేవలం ఏసీ రూమ్స్, అద్భుతమైన భవనాలు




కాదు పిల్లలు పరుగులు తీయడానికి, ఆడిపాడడానికి విస్తారమైన ఆట స్థలం ఉండాల్సిందేనన్నారు. సిద్దిపేటలో ఇంత మంచి ప్రమాణాలతో స్కూల్ ప్రారంభం కావడం గర్వకారణమని పేర్కొంటూ, సంస్థ మరింత ఎత్తులకు ఎదగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





# ఘనంగా వాసవిమాత జయంతి ఉత్సవాలు

### రథోత్సవాన్ని ప్రారంభించిన హరీష్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 26 , (ప్రజాజ్యోతి):వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు పట్టణం లోని ఆర్య వైశ్య భవనంలో ఘనంగా జరిగాయి. ఉదయం పతాకావిష్కరణ, 102 కలశం ల చేత అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమ అర్చన , అనంతరం సాయంత్రం నిర్వహించిన రథోత్సవం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన రథోత్సవాన్ని ప్రారంభించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జై వాసవి మాత నినాదాలతో ఆ





ప్రాంతం మారుమోగింది. సంప్రదాయ వాద్యాల నడుమ, పూలతో అలంకరించిన రథంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని కోరుకున్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను, సాంప్రదాయాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ , పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు అయిత బాల్ రాజేశం, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , జిల్లా ఆర్య వైశ్య మహాసభ కోశాధికారి డా.మాంకాల నవీన్ కుమార్ , రాజేశం , గంప కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సత్తు తిరుమల్ రెడ్డి

### పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### నూతన సభ్యులు సత్తు తిరుమలరెడ్డి



దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి): బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దుబ్బాక మున్సిపాలిటీ చెల్లాపూర్ కు చెందిన సత్తు తిరుమల్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వా లక్ష్మీనర్సయ్య ఉత్తర్వులు జారీ చేశారు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుండి ఉద్యమాలు నిర్వహించే తిరుమలరెడ్డి గతంలో సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా పని చేశారు. గత 20 సంవత్సరాలుగా తిరుమలరెడ్డి బిజెపిలో వివిధ బాధ్యతల్లో పనిచేశారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా, బిజెపి దుబ్బాక మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా, బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులుగా, బిజెపి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా పని చేశారు.ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ ... రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తానని, రైతులలో బీజేపీని మరింత విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నాకు ఈ బాధ్యతను అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారికి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనరసయ్య గారికి గౌరవ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారికి ఎమ్మెల్సీ గోదావరి అంజి రెడ్డి గారికి మాజీ జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి గారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.